




# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 17-04-2026


### కేపీహెచ్‌బీ ఫిష్ మార్కెట్‌లో బినామీల

# దందాకు చెక్

- జీహెచ్ఎంసీ నుంచి మత్స్య శాఖకు మార్కెట్ నిర్వహణ బదిలీ
- అర్హులైన మత్స్యకారులు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకే దుకాణాలు కేటాయించాలి
- గత పదేళ్లలో పేదల పేరిట సాగిన బినామీల దోపిడీపై ఆధారాలున్నాయి
- మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన కూకట్‌పల్లి కాంగ్రెస్ నేతలు
- వారం రోజుల్లో మార్కెట్‌ను పరిశీలిస్తానని మంత్రి హామీ

02



## రోడ్లపై చెత్త వేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సంతలను నిర్వహించుకోవాలి

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ )**

నార్సింగ్ సర్కిల్ మణికొండ ప్రాంతంలో వారాంతపు సంతలను మూసివేయడం వల్ల చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంతలపై ఆధారపడి జీవనం సాగిస్తున్న అనేక కుటుంబాలు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపోతే, వారాంతపు కూరగాయల మార్కెట్లు లేకపోవడంతో స్థానిక ప్రజలు కూడా నిత్యావసర సరుకులు కొనుగోలు చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ నేపథ్యంలో మాజీ కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి మరియు ఇతర నాయకులు సమస్యను స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం సమర్పించారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ సానుకూలంగా స్పందిస్తూ, ట్రాఫిక్ సమస్యలు లేకుండా, రోడ్లపై చెత్త వేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సంతలను నిర్వహించుకోవాలని సూచించారు. అలాగే, ఈ సమస్యను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు తెలియజేస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి కి ఫోన్ ద్వారా సమాచారం అందించినట్లు నాయకులు తెలిపారు.చిన్న వ్యాపారుల ఉపాధి రక్షణతో పాటు ప్రజలకు సౌకర్యం కల్పించేలా అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్ కుమార్, గంగాధర్, పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన శ్రీ వేం నరేందర్ రెడ్డి

**కూకట్ పల్లి, ఏప్రిల్ 16 (క్రైమ్ మిర్రర్) :**

పార్లమెంట్ లో నేడు నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి ని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన నిరంతర ప్రజా సేవకుడు, వేం నరేందర్ రెడ్డి తెలంగాణ ప్రజల గురించి, సమస్యల గురించి పార్లమెంట్ లో రాష్ట్ర హక్కులు, నిధుల గురించి తెలంగాణ ప్రభుత్వం తరపున పోరాటం చేసి, రాజ్యసభలో తెలంగాణ వాణి మరింత బలంగా వినిపించి తెలంగాణ అభివృద్ధి వారి భాగస్వామ్యం మరింత ఉండాలని కోరారు. భవిష్యత్తులో ప్రజాసేవలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, తెలంగాణ కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు.



## 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికతో సమగ్ర మార్పు తీసుకురావాలి

02

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

- గ్రామ, మండల స్థాయిలో ప్రజాపాలన కార్యక్రమాలు విజయవంతంగా అమలు
- స్థానిక నాయకత్వాన్ని సమన్వయం చేసి సమస్యల పరిష్కారం వేగవంతం చేయాలి
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి
- సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలి

కూసుమంచి మండల కేంద్రంలో విజయ రామ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మండల స్థాయి ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

# కేపీహెచ్‌బీ ఫిష్ మార్కెట్‌లో బినామీల దందాకు చెక్

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 16 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ బాలాజీ నగర్ డివిజన్) లోని జీహెచ్‌ఎంసీ ఫిష్ మార్కెట్‌లో గత పదేళ్లుగా సాగుతున్న బినామీల దోపిడీకి ఎట్టకేలకు చెక్ పడింది. ఈ మార్కెట్ నిర్వహణను జీహెచ్‌ఎంసీ పరిధి నుంచి మత్స్య శాఖకు బదిలీ చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమ, మత్స్య, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో కూకట్‌పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, ముదిరాజ్, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు రాజు ముదిరాజ్, ఏఎంసీ డైరెక్టర్ ఫణీంద్ర కుమార్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా కేపీహెచ్‌బీ ఫిష్ మార్కెట్‌ను స్వయంగా పరిశీలించి, శిథిలావస్థలో ఉన్న మార్కెట్ భవనానికి మరమ్మతులు చేయించాలని వారు మంత్రికి విన్నవించారు. మార్కెట్‌లోని దుకాణాలను కేవలం దళారులకే కాకుండా, అర్హులైన గంగపుత్రులు, ముదిరాజ్‌లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు కేటాయించి వారికి ఉపాధి కల్పించాలని కోరారు. నేతల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన మంత్రి వాకిటి శ్రీహరి.. కచ్చితంగా వారం రోజుల్లో మార్కెట్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తానని హామీ ఇచ్చారు.

**గత పదేళ్లలో బినామీల దోపిడీ..**

గత పదేళ్ల ప్రభుత్వ హయాంలో పాలకుల అండతో కేపీహెచ్‌బీ ఫిష్ మార్కెట్‌లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని నేతలు తీవ్రస్థాయిలో ఆరోపించారు. పేదల పేరుతో దుకాణాలు తీసుకుని, వాటిని తమ పార్టీకి చెందిన బినామీలకు కట్టబెట్టారని మండిపడ్డారు. నిబంధనల ప్రకారం జీహెచ్‌ఎంసీకి నెలకు కేవలం రూ. 1000 అద్దె చెల్లించాల్సి ఉండగా.. అక్రమార్కులు, బినామీలు మాత్రం వ్యాపారుల నుంచి నెలకు రూ. 15 వేల నుంచి రూ. 25 వేల వరకు దౌర్జన్యంగా వసూలు చేసి జేబులు నింపుకున్నారని విమర్శించారు. ఇందుకు సంబంధించిన పూర్తి ఆధారాలు, సాక్ష్యాలు తమ వద్ద ఉన్నాయని వారు స్పష్టం చేశారు. గత జోనల్ కమిషనర్ మమత హయాంలోనే అధికారుల కనుసన్నల్లో ఈ అక్రమ దందా యథేచ్ఛగా సాగిందని వారు ఆరోపించారు.

**ఫలించిన రెండేళ్ల పోరాటం..**

మార్కెట్లో దళారుల అక్రమాలకు అడ్డుకట్ట వేసి, ఫిష్ మార్కెట్ నిర్వహణను మత్స్య శాఖకు అప్పగించాలంటూ టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి బండి రమేష్ సహకారంతో గత రెండేళ్లుగా పెద్ద ఎత్తున పోరాటం చేశామని నేతలు గుర్తుచేశారు. సంబంధిత మంత్రులు, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులను పలుమార్లు కలిసి విన్నవించిన ఫలితంగానే.. నేడు జీహెచ్‌ఎంసీ నుంచి మత్స్య శాఖకు మార్కెట్ బదిలీ జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. మార్కెట్ నిర్వహణను మత్స్య శాఖ పరిధిలోకి తేవడంతో, ఇకపై దళారీల ప్రమేయం లేకుండా నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

---

# 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికతో సమగ్ర మార్పు తీసుకురావాలి

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: :** ఖమ్మం జిల్లాలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణతో గ్రామాలలో సమగ్ర మార్పు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. గురువారం కూసుమంచి మండల కేంద్రంలోని విజయరామ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మండల స్థాయి ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం మార్చి 6 నుండి ప్రతిష్టాత్మకంగా 99 రోజుల "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలోని ప్రతి అంశాన్ని ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు విజయవంతంగా అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఏప్రిల్ 2న గ్రామ స్థాయి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని, అదే విధంగా మండల కేంద్రాల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఇటీవల గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలకు కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఉత్సాహంతో ఉన్నారని, వారిని సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలని ముఖ్యమంత్రి సూచించారని తెలిపారు. గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ఉన్న సమస్యలను స్థానిక నాయకత్వంతోనే పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పెండింగ్ నిధులను విడుదల చేసిందని తెలిపారు. ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి పరిష్కరించాలని, ముఖ్యంగా శానిటేషన్, వీధి దీపాల నిర్వహణ, మల్టీ పర్పస్ వర్కర్లకు సమయానికి వేతనాల చెల్లింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ప్రతి నియోజక వర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేయగా, ఖమ్మం జిల్లాకు సుమారు 16 వేల 500 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. వీటిలో 2800 ఇళ్లు పూర్తయ్యాయని, 8200 ఇళ్లకు స్లాబ్ పనులు పూర్తయ్యాయని, తొందరలోనే సుమారు 10 వేల ఇళ్లు ప్రారంభోత్సవానికి సిద్ధమవుతాయని చెప్పారు. కూసుమంచి మండలంలో 690 ఇళ్లు మంజూరు కాగా, ఇంకా ప్రారంభం కాని 43 ఇళ్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించేలా సర్పంచులు, స్థానిక నాయకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సోమవారం లబ్ధిదారులకు నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. కూసుమంచి మండలంలో కొత్త జూనియర్ కాలేజీ, 100 పడకల ఆసుపత్రి నిర్మాణాలకు పునాది పడిందని, అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అదే విధంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, 500 గ్యాస్ సిలిండర్, వడ్డీ లేని రుణాలు, క్వింటాల్‌కు 500 బోనస్, కల్యాణ లక్ష్మి వంటి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కూసుమంచి మండలాన్ని ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలులో ఆదర్శంగా నిలపాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రమేష్, కూసుమంచి మండల ఇన్చార్జి ఎంపీడీవో రాజారావు, తహసీల్దార్ సైదులు, అగ్రికల్చర్ ఆఫీసర్ వాణి, హెచ్ ఓ అపర్ణ, ఎంఈఓ వీరస్వామి, ఐసిడిఎస్ ఉమా, వైద్యాధికారి డాక్టర్ సాయి, వెటర్నరీ డాక్టర్ నీలకంఠం, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---



# ఉపాధి హామీ పథకానికి ఉరేస్తున్న మోడీ ప్రభుత్వం

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా**

**బీబీనగర్, ఏప్రిల్ 16(క్రైమ్ మిర్రర్) :** వామపక్ష పార్టీలు , వ్యవసాయ కార్మిక సంఘాల పోరాటాల ఫలితంగా వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఉరేస్తూ కార్మికుల పొట్టగొడుతున్నాదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ విమర్శించారు. గురువారం బీబీనగర్ మండల పరిధిలోని మోద్గుంపల్లి గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించిన అనంతరం వారిని ఉద్దేశించి నర్సింహ మాట్లాడుతూ గ్రామీణ పేదల జీవన పరిస్థితుల్లో మార్పు తెచ్చి, రెండు పూటలా తిండి పెడుతున్న ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి కూలీలు తింటున్న కంచాన్ని గుంజుకున్నట్టు మోడీ ప్రభుత్వం ప్రవర్తిస్తుందని అన్నారు. కాయ కష్టం చేసిన 200 రూపాయలు రాని ఉపాధి హామీలో అనేక రకాలైన జీవోలు తెచ్చి కార్మికులను కష్టాలపాలు చేస్తున్నాడని విమర్శించారు. ఈ- కేవైసీ విధానం తేవడంవల్ల పని ప్రదేశంలో నెట్టు సరిగ లేక, కూలీల ఫోటోలు రాక నానా తిప్పులు పడుతున్నారని అన్నారు. ఈ- కేవైసీలో ఫోటో రాకపోతే ఆరోజు కూలీకి తీసుకునే పరిస్థితి లేదని ఆవేదన వెలుబుచ్చారు. ఇలాంటి తప్పుడు జీవోలను పేదల మీద, వారి యొక్క జీవిత పరిస్థితుల మీద అవగాహన ఉన్న ఏ ప్రభుత్వం కూడా ఇలాంటి విధానాలు, జీవోలు తీసుకురాదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తీసుకొచ్చిన జీరాంజీ చట్టాన్ని రద్దుచేసి పాత ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, కొత్త కొత్త జీవోలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీలో సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని, పని ప్రదేశంలో నీడ కోసం టెంట్, తాగడానికి నీళ్లు, మెడికల్ కిట్టు, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వీటి సాధన కోసం జిల్లా వ్యాప్తంగా అన్ని మండల ఎంపిడిఓ ఆఫీసుల ముందు ఈ నెల 20 నుండి 25 వరకు నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమాలలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని జయప్రదం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు. అనంతరం కార్మికులకు ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందించినారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్, సిఐటియు మండల కన్వీనర్ బండారి శ్రావణ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింహ, కార్మికులు మట్ట పద్మ, వెంకటమ్మ, అంజమ్మ, మానస, సిలివేరు మంజుల , కవిత, గౌరుకంటి అరుణ, క్రిష్ణవేణి, పద్మ, లలిత, గుండు యాదమ్మ తదితరులు పాలుగోన్నారు.



# మోటకొండూర్ మండలంలో ఘనంగా "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" సభ

- ప్రధాన అతిథిగా పాల్గొన్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న
- అర్హులైన ప్రతి కుటుంబానికి పథకాలు చేరాలి అధికారులకు కఠిన సూచనలు
- నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవు మల్లన్న హెచ్చరిక
- 99 రోజుల కార్యక్రమం విజయవంతానికి జిల్లా యంత్రాంగం సమన్వయం అవసరం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం): ఏప్రిల్ 16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మోటకొండూర్ మండలం గురువారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలనప్రగతి ప్రణాళిక" (థీమ్:అరైవ్-అలైవ్) కార్యక్రమంలో భాగంగా మోటకొండూర్ మండలంలో మండల స్థాయి సభ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేద, మధ్యతరగతి కుటుంబాలకు నేరుగా చేరేలా అధికారులు బాధ్యతగా పని చేయాలని సూచించారు. ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు."99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో జిల్లా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సిబ్బంది, ప్రజలు పెద్ద



సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేశారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కార్యక్రమాలకు ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. మండల స్థాయిలోనే ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయడంలో ఈ కార్యక్రమం కీలకంగా నిలుస్తుందని అధికారులు, ప్రజలు అభిప్రాయపడ్డారు.

# ఉపాధి హామీ పథకానికి ఉరేస్తున్న మోడీ ప్రభుత్వం

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 16:** వామపక్ష పార్టీలు,వ్యవసాయ కార్మిక సంఘాల పోరాటాల ఫలితంగా వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఉరేస్తూ కార్మికుల పొట్టగొడుతున్నాడని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ విమర్శించారు. గురువారం బీబీనగర్ మండల పరిధిలోని మోద్గుంపల్లి గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించిన అనంతరం వారిని ఉద్దేశించి నర్సింహ మాట్లాడుతూ గ్రామీణ పేదల జీవన పరిస్థితుల్లో మార్పు తెచ్చి,రెండు పూటలా తిండి పెడుతున్న ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి కూలీలు తింటున్న కంచాన్ని గుంజుకున్నట్టు మోడీ ప్రభుత్వం ప్రవర్తిస్తుందని అన్నారు. కాయ కష్టం చేసిన 200 రూపాయలు రాని ఉపాధి హామీలో అనేక రకాలైన జీవోలు తెచ్చి కార్మికులను కష్టాలపాలు చేస్తున్నాడని విమర్శించారు. ఈ- కేవైసీ విధానం తెవడంవల్ల పని ప్రదేశంలో నెట్టు సరిగ లేక, కూలీల ఫోటోలు రాక నానా తిప్పులు పడుతున్నారని అన్నారు. ఈ- కేవైసీలో ఫోటో రాకపోతే ఆరోజు కూలీకి తీసుకునే పరిస్థితి లేదని ఆవేదన వెలుబుచ్చారు. ఇలాంటి తప్పుడు జీవోలను పేదల మీద, వారి యొక్క జీవిత పరిస్థితుల మీద అవగాహన ఉన్న ఏ ప్రభుత్వం కూడా ఇలాంటి విధానాలు, జీవోలు తీసుకురాదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తీసుకొచ్చిన జీరాంజీ చట్టాన్ని రద్దుచేసి పాత ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, కొత్త కొత్త జీవోలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీలో సంవత్సరానికి 200 రోజుల పని దినాలు



కల్పించి, రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని, పని ప్రదేశంలో నీడ కోసం టెంట్, తాగడానికి నీళ్లు, మెడికల్ కిట్టు, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వీటి సాధన కోసం జిల్లా వ్యాప్తంగా అన్ని మండల ఎంపిడిఓ ఆఫీసుల ముందు ఈ నెల 20 నుండి 25 వరకు నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమాలలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని జయప్రదం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు. అనంతరం కార్మికులకు ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందించినారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్, సిఐటియు మండల కన్వీనర్ బండారి శ్రావణ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింహ, కార్మికులు మట్ట పద్మ,వెంకటమ్మ,అంజమ్మ, మానస,సిలివేరు మంజుల, కవిత,గౌరుకంటి అరుణ, క్రిష్ణవేణి,పద్మ,లలిత,గుండు యాదమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# "దోస్త్ " 2026 పోస్టర్ ఆవిష్కరణ

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరడానికి డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ "దోస్త్ "ద్వారా తొలిదశ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభమైనదని ఎస్ ఆర్ బి జి ఎన్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా తెలిపారు. దోస్త్ ప్రవేశాల ప్రచార పోస్టర్ ని గురువారం ఆవిష్కరించారు. ఇంటర్ పాసైన విద్యార్థులు త్వరితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. మే 7వరకు రిజిస్ట్రేషన్స్, ఈనెల 30నుంచి మే 8వరకు వెబ్ ఆప్షన్స్ పెట్టుకోవచ్చని తెలిపారు రిజిస్ట్రేషన్ సమయంలో ఇంటర్ ద్వితీయ



సంవత్సరం హాల్ టికెట్ , ఆధార్ కార్డు, ఆధార్ కార్డు కు లింకైన ఫోన్ నెంబర్, టెన్త్, ఇంటర్ మెమోలు,6నుంచి 10వ తరగతి వరకు స్టడీ కండక్ట్ సర్టిఫికెట్ల జిరాక్సులు,ఇంటర్ టీ.సి, రెండు పాస్ పోర్ట్ ఫోటోలు కుల, ఇటీవల తీసుకున్న ఆదాయధృవీకరణ పత్రం వెంట తీసుకు రావాలని సూచించారు. ఇతర వివరాలకు తమ కళాశాల దోస్త్ సహాయ కేంద్రంతో పాటు,9849841555, 9618896949, నెంబర్ల లో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏ.ఎల్.ఎన్.శాస్త్రి, దోస్త్ కోఆర్డినేటర్ సలీం పాషా,ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద, దోస్త్ టెక్నికల్ అసిస్టెంట్ యాలాద్రి వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.



# వట్టిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం.

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు, మర్రిగూడ మండలం వట్టిపల్లి గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో, దొడ్డురకం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని, మాల్ మార్కెట్ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామదాసు శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ బిక్షం, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాల్ మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ.. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న తమ ప్రభుత్వం, దొడ్డురకం ధాన్యానికి 2,399 రూపాయలు, సన్నరకం ధాన్యానికి 2,499 రూపాయల మద్దతు ధరతో పాటు, అదనంగా 500 రూపాయల బోనస్ అందిస్తోందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ పాల్వాయి అనిల్ కుమార్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మేతరీ యాదయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు మేకల జగన్ మోహన్ రెడ్డి, కొడలా వెంకట్ రెడ్డి, పాదం రవి, అయితగోని వెంకటయ్య, రామావత్ లక్ష్మణ్ మాజీ సర్పంచ్ లు, కుంభం శ్రీనివాస్ రెడ్డి, జంగిలి రవి, మల్గిరెడ్డి గోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ లు, మేతరీ శంకర్, మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మునగాల జాగాల్ రెడ్డి, బూడిద బిక్షం, ఉప్పునుతుల మల్లయ్య, కొట్టం శ్రీనివాస్, నందికొండ లింగారెడ్డి, సిలువేరు యాదయ్య, సిర్పంగి శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు, సలవోజు బిక్షమాచారి, యూత్ కాంగ్రెస్ నాయకులు గ్యార వెంకటేష్, రవి, వంపు రామ్ చరణ్ మండల నాయకులు, ఏఈఓ,పాక్స్ సెక్రటరీ, పాక్స్ మాజీ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం

- శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మహిళా కార్పోరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజవర్గంకు చెందిన తెలంగాణ రాష్ట్ర మహిళా కార్పోరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి భాస్కర్ పార్లమెంట్ వేదికగా రాజ్యసభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డిని గురువారం రోజు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసినారు.



# ఎస్టీ చైర్మన్ నీ అవమానపర్చిన ప్రతిపక్ష సర్పంచ్లు నాయకులు

**సీనియర్ కాంగ్రెస్ యువ నాయకులు బత్తుల నవీన్ కుమార్**



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 16:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం గురువారం రోజు పలు గ్రామాల్లో బోగారం, నిథానపల్లి, శోభనాద్రిపురం, లక్ష్మాపురం గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు రామన్నపేట వలిగొండ మండల కేంద్రాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భీమా నాయక్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది.కావాలని ప్రతిపక్ష సర్పంచ్లు నాయకులు ఆయా గ్రామాలకు ఒక రోజు ముందుగానే సమాచారం ఇవ్వడం జరిగింది.కానీ కావాలని బోగారం,తుమ్మలగూడెం సర్పంచ్లు చైర్మన్ భూక్యా నాయక్ ఎస్టీ అనీ ఆయన కొనుగోలు కేంద్రాలు ప్రారభించిన మళ్ళీ వారు ఆయనని అవమానపరిచే విధంగా ఫోటోలు దిగి ప్రారంభించిన విధంగా ఫోటోలు తీసి సోషల్ మీడియాలో పెట్టడం నిజంగా బాధాకరం విషయం. అలాగే లక్ష్మాపురం సర్పంచ్ తన భర్త వారి పర్యటన సమయం తెలిసి కూడా చైర్మన్ భీమా నాయక్ వచ్చిన తర్వాత కూడా 20 నిమిషాలు ఆలస్యం చేసి ఒక ఎస్టీ చైర్మన్ అని లేటుగా వచ్చి అవమాన పరిచారు. సర్పంచ్ భర్త వీరస్వామి నోటికి ఎంత వస్తే అంత మాటలు అన్నారని అయినప్పటికీని పాలక పక్షం మౌనంగా ఉండి అక్కడ నుండి వెళ్ళడం జరిగిందని సర్పంచ్ లేకుండానే ఓడిపోయిన వ్యక్తిచే కొబ్బరి కాయ కొట్టించారని రిబ్బన్ కట్ చేయించారని దుష్పచారశీ చేశారు.బొట్టు కంకణం కొబ్బరీ కాయ కూడా ముట్టుకోలేదని ఆధారాలు ఫోటోలు ఉంటే దమ్ము ఉంటే చూపియ్యాలి కేవలం ప్రభుత్వ ప్రతినిధుల వెనుక ఉన్నంత మాత్రాన అసత్యలు ప్రచారం చేయడం సబబూ కాదని అక్కడికి వచ్చిన మార్కెట్ ఐకెపి వాళ్ళని అడిగిన చెప్తారని వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని సీనియర్ కాంగ్రెస్ యువ నాయకులు బత్తుల నవీన్ కుమార్ అన్నారు.

# చౌటుప్పల్ బస్టాండ్ ఎదురుగా ఓపెన్ ఫ్లై ఓవర్ బిడ్జిని నిర్మించాలి

**చౌటుప్పల్, ఏప్రిల్ 16, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ నేషనల్ హైవే 65 విస్తరణలో భాగంగా చౌటుప్పల్ లో బస్టాండ్ ఎదురుగా ఓపెన్ ఫ్లై ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని, గురువారం అమరజీవి కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్వారక భవనంలో సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎండి జహంగీర్ మాట్లాడుతూ... చౌటుప్పల్ హైదరాబాద్ కు దగ్గరలో ఉండడం వలన 60 వేల జనాభాతో అభివృద్ధి జరుగుతున్న తరుణంలో నేషనల్ హైవే 65 విస్తరణలో భాగంగా కేవలం చిన్న కొండూరు రోడ్డు, తంగడపల్లి రోడ్డు, వద్ద మాత్రమే ఓపెన్ ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించడం వల్ల బస్టాండుకు వెళ్లాల్సినటువంటి బస్సులు, వాహనాలకు, ప్రయాణికులకు, ఇబ్బందిగా మారుతుందని అన్నారు. కావున హైవే అధికారులు, స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శ్రద్ధ వహించి బస్టాండు ఎదురుగా ఓపెన్ ఫ్లై ఓవర్ బ్రిడ్జిని నిర్మించి వ్యాపారస్తులను, స్థానిక ప్రజలను, కాపాడవలసినగా కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, రాగిరి కిష్టయ్య, నాయకులు బండారు నరసింహ, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, బొడ్డు అంజిరెడ్డి, సప్పిడి శ్రీనివాసరెడ్డి, తూర్పునూరు మల్లేశా, చిగురు ఈ దయ, భావనలపల్లి స్వామి, సిల్వర్ జంగయ్య, మగుదల రాములు, పాల్గొన్నారు .



# ఆలేరు ఎమ్మెల్యేకి సవాల్ విసిరేస్థాయి కల్లూరు నీదికాదు

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి**

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 16:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే,యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులైన బీర్ల ఐలయ్యకి కల్లూరు రామచంద్రారెడ్డి సవాల్ విసిరారు ఆ సవాల్ కు స్పందించిన ఆత్మకూరు(ఎం) మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి పత్రికలతో మాట్లాడుతూ సవాల్ విసిరే స్తాయి నీది కాదు కల్లూరు రామచంద్రారెడ్డి అంటున్నారు. రాజపేట మండలం చల్లూరు గ్రామం 324 సర్వే నెంబర్లో గత 20 సంవత్సరాల నుంచి డెవలప్మెంట్, లేఅవుట్ పనులు జరుగుతున్నాయి, 2019 సంవత్సరంలో టిఆర్ఎస్ హయాంలో నారాయణ రావు అనే వ్యక్తి శ్రీని క్రషర్ పేరుతో 324 సర్వే నెంబర్లో లేఅవుట్, వెంచర్ డెవలప్మెంట్ పనులకు 2021 నుండి 2024 వరకు మైనింగ్, క్రషర్ కంపెనీని నడిపాడు.ఆ క్రషర్ కి మైనింగ్ పర్మిషన్లు ఇచ్చింది ఎవరు, కరెంట్ కనెక్షన్ ఎవరు హాయంలో ఇచ్చారు. 2023 డిసెంబర్లో ప్రజా ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుంచి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రజల మధ్య ఉంటూ అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతుంటే ఓర్వలేక, ఒక బలహీన వర్గాల నాయకుని ఎదుగుదలను చూసి తట్టుకోలేక అసత్య ఆరోపణలు చేస్తూ, బట్ట కాల్చి మీదేద్దాం అని చూస్తున్నారు.గతంలో సక్రమమైనవి ఇప్పుడు అక్రమం ఎలా అయింది బహిరంగ చర్చ ద్వారా తెలుద్దాం.ఆ బహిరంగ చర్చలో ఎమ్మెల్యేపై చేసిన ఆరోపణ నిరూపించకపోతే అదే ప్రజలతో కల్లూరు రామచంద్రారెడ్డికి తగిన బుద్ధి చెప్తాము.ఆలేరు ప్రజలకు 24 గంటలు సేవ చేస్తున్న ఎమ్మెల్యేపై మరొకసారి అసత్య ఆరోపణలు చేస్తే కల్లూరు రామచంద్రారెడ్డి ఖబడ్దార్.రాజపేట మండలం చల్లురు క్రషర్ ఎవరిది, అనుమతులు ఉన్నాయా లెవా ఆ కంపెనీ యజమానులను అడిగితే తెలుస్తుంది కానీ ప్రతిసారి బీర్ల ఐలయ్యపై ఆరోపణలు చేస్తే చూస్తూ ఎవరు ఊరుకోరు.మీ బిఅరెస్



మీ బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్నపుడే ఆ క్రషర్ ప్రారంబించారు. మెక్కిందంతా మెక్కి ఇప్పుడు బీర్ల అయిలయ్యపై ఆరోపణలు చేయడం సరికాదు.మా ఎమ్మెల్యే సవాల్ ని స్వాగతించే స్థాయి నీకు లేదు కల్లూరి...మేము వస్తాం ఆ కంపెనీ ఎవరిది యజమానులెవరు తెలుస్తాం. మొన్న మీడియా సమావేశంలోనే మా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య క్రషర్ కు మాకు సంబంధం లేదని చెప్పిన మళ్ళీ పుల్ల పెట్టి గెలికి వాసన చూస్తున్నావ్ కల్లూరి.ఈరోజు ప్రతి గ్రామంలో ప్రతి వాగు వంక చెరువులు నిండి జలకళ సంతరించుకుంటే అది చూసి ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నావ్.ఓ బిసి బిడ్డగా అయిలన్న ఎదుగుతుంటే ఓర్వలేక ,ఏమి పని లెనోనివి నువ్ ఊకె ఆరోపణలు చేయడం బంద్ చెయ్.ఈ రోజు నియోజకవర్గంలో అనేక రకాల సేవ కార్యక్రమాలు చేసి నియోజకవర్గంలో పేద ప్రజల మనసు గెలుచుకొని ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్రంలో ప్రభుత్వ విప్ గా బాధ్యతలు చేపడుతున్న సందర్భంలో ఓర్వలేక ఆరోపణలు చేయడం సరికాదు. మరోసారి బీర్ల ఐలయ్యపై ఆరోపణలు చేస్తే నిన్ను గ్రామాలలో తిరగనీయం ఖబర్దార్ కల్లూరు రామచంద్రారెడ్డి.నువ్వు ఏ డేట్ చెప్పు అక్కడికి మా నాయకులము మేము వస్తాము కంపెనీ ఎవరిదో కంపెనీ యజమానులతోనే బుద్ధి చెప్పిస్తాము. ఖబడ్దార్ కల్లూరి మా ఐలన్న జోలికి వస్తే ఖబడ్దార్ అంటున్న ఆత్మకూరు(ఎం) మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి.

# విద్యార్థులు సమాజంపై అవగాహన కలిగి ఉండాలి




**సీఐ జి.మన్మధ కుమార్, ఎస్సైలు ఉపేందర్ రెడ్డి, అజయ్ భార్గవ్**

**చౌటుప్పల్, ఏప్రిల్ 16, క్రైమ్ మిర్రర్:** విద్యార్థులు విద్యతోపాటు, సమాజంపై కూడా సంపూర్ణ అవగాహనను కలిగి ఉండాలని చౌటుప్పల్ సీఐ జి మన్మధకుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం చౌటుప్పల్ సిఐ జి మన్మధ కుమార్, ఎస్సైలు ఉపేందర్ రెడ్డి,అజయ్ భార్గవ్ లు చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ట్రినిటీ పాఠశాలను సందర్శించారు. హైస్కూల్లో పిల్లలు రవాణా చేసే స్కూల్ బస్సు డ్రైవర్లకు రోడ్డు భద్రత వారోత్సవాలు సందర్భంగా అవగాహన సమావేశము ఏర్పాటు చేసి డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై పలు సూచనలు చేశారు. విద్యార్థులను ప్రతి రోజు సురక్షితంగా వారి వారి గమ్యస్థానాలకు చేర్చాలని, స్కూల్ బస్సులను జాగ్రత్తగా నడపాలని సూచించారు.బస్సులకు ఇన్సూరెన్స్ తప్పకుండా ఉండాలని సూచించారు.అలాగే ఫిట్నెస్ సర్టిఫికెట్ కూడా ఉండాలని బస్సు డ్రైవర్లు విధిగా యూనిఫారం ధరించాలని అన్నారు. ట్రాఫిక్ ఉన్న ప్రదేశాలలో స్కూల్ బస్సులను జాగ్రత్తగా నడపాలని అన్నారు. డ్రైవర్లు మద్యపానం చేయకూడదని అన్నారు.పిల్లలను ఇంటి వద్ద నుండి తీసుకువచ్చి మళ్లీ పిల్లలను వారు వారి గమ్యస్థానాలను చేసే వరకు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అనంతరం డ్రైవర్ల చేత రోడ్డు భద్రత నియమాలను పాటిస్తా మాని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ట్రినిటీ స్కూల్ ప్రైమరీ విద్యార్థులకు బోధన విధానాలను అడిగి తెలుసుకున్నారు.అలాగే బోధనా పరికరాలను పరిశీలించి పిల్లలకు స్కూల్ విద్య ఏకాకుండా సమాజంలో జరుగుతున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే విద్యార్థులపై ట్రినిటీ స్కూల్ యజమాన్యం తీసుకుంటున్న శ్రద్ధ ను చూసి సిఐ స్కూల్ యజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ స్కూల్ చైర్మన్ కే.వి.బి కృష్ణారావు, ప్రిన్సిపాల్ కం డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల,ఎస్ఐలు అజయ్ భార్గవ్, ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పాఠశాల బస్సు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.




## సమన్వయంతో అభివృద్ధికి పాటుపడాలి : డిపిఓ శంకర్ నాయక్

✦ మునుగోడు మండల స్థాయి సమావేశం

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** గ్రామాల అభివృద్ధికి సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో అభివృద్ధికి పాటుపడాలి మండల ప్రత్యేక అధికారి డిపిఓ శంకర్ నాయక్ అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా మునుగోడు సత్య ఫంక్షన్ హాల్ లో మండల స్థాయి సమావేశం ఎంపిడిఓ యుగంధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల ప్రత్యేక అధికారి ,జిల్లా పంచాయతీ అధికారి కరంటోతు శంకర్ నాయక్ పాల్గొని ముఖ్యమంత్రి సందేశాని చదివి వినిపించారు...వివిధ శాఖల వారి నివేదికను చదివి వినిపించారు..తహశీల్దార్ నరేష్,ఎస్సై ఇరుగు రవి,విద్యాశాఖాధికారి తల్లమల్ల మల్లేశం, వ్యవసాయాధికారి పద్మజ, సీడీపీఓ లావణ్య,ఎంపీఓ కేదార్నాద్, వివిధ శాఖల అధికారులు,వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..

## ఆర్డీఓ ఆకస్మిక తనిఖీ



**జైపూర్ ఏప్రిల్ 16 (క్రైమ్ మిర్రర్):** జైపూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని మంచిర్యాల ఆర్డీవో ఎస్. శ్రీనివాసరావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సిబ్బంది సమయానికి విధులకు హాజరుకావాలని ఆదేశించారు. భూభారతి పెండింగ్ ఫైళ్లను త్వరగా పూర్తి చేయాలని, సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించాలని సూచించారు.ప్రజలకు సేవలు వేగంగా అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

❑ సోషల్ మీడియా రాష్ట్ర ఇంచార్జ్ పెద్దగోని మౌనిక గౌడ్



**చౌటుప్పల్, ఏప్రిల్ 16,క్రైమ్ మిర్రర్ :** యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశానుసారం హైదరాబాదులో ఈనెల 18న ఇందిరా పార్కు వద్ద ధర్నా చౌక్ లో జరిగే మహా ధర్నా కార్యక్రమాన్ని యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారి ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సోషల్ మీడియా రాష్ట్ర ఇన్చార్జ్ పెద్దగోని మౌనిక గౌడ్ గురువారం తెలియజేశారు.ఈ సందర్భంగా మౌనిక గౌడ్ మాట్లాడుతూ.. దేశ ప్రయోజనాలను అమెరికా చేతిలో తాకట్టుపెట్టి, భారత ప్రజలకు, రైతులకు అన్యాయం చేస్తూ, ప్రముఖ వ్యాపారవేత అదానికి మేలు చేసే ఇండో యూఎస్ ట్రేడ్ డీల్ ను రద్దు చేయాలని కోరుతూ హైదరాబాద్ లో జరిగే ధర్నాను విజయవంతం చేయగలరని యువజన కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు మౌనిక గౌడ్ తెలియజేశారు.

## నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు కోసం వినతి సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని మోత్కూర్ భువనగిరి ప్రధాన రహదారి నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు నిర్మిస్తున్న రెండు వరుసలా రోడ్డుకు ఆనుకుని ఉన్న పాత విద్యుత్ స్తంభాలను తొలగించి,రోడ్డుకు దూరంగా ఇరువైపులా నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని గురువారం మండల విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ ఏఈ ప్రవీణ్‌కు స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ధనలక్ష్మి మాట్లాడుతూ గ్రామంలో ఇండ్లకు ఆనుకుని ఉన్న విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయని, స్తంభాల మధ్య దూరం ఎక్కువగా ఉండటం వల్ల వైర్లు మనుషులకు అందే స్థాయిలో ఉన్నాయని, అలాగే శివాలయం ముందు ఉన్న కాలనీలో నూతనంగా నిర్మించిన ఇండ్లకు విద్యుత్ సరఫరా కల్పించాలని, డబుల్ రోడ్డుకు ఆనుకుని ఉన్న స్తంభాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గ్రామంలో నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ ఏఈని కోరారు.ఈ విషయంపై స్పందించిన ఏఈ ప్రవీణ్ మాట్లాడుతూ కొత్తగా విద్యుత్



మీటర్లు ఏర్పాటు చేసుకునే వారికి విద్యుత్ సరఫరా దూరం ఎక్కువగా ఉంటే ప్రభుత్వం నూతన స్తంభాలు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. రోడ్డు వెంబడి కొత్త స్తంభాల ఏర్పాటుకు అయ్యే ఖర్చును భరిస్తే, సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.నూతన విద్యుత్ స్తంభాలకు అయ్యే ఖర్చులను భరిస్తామని ఏఈకి సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెం మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలి

**మండల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో మండల సభలో అధికారులకు సిపిఐ ఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను వినతి**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తిరుమలాయపాలెం మండలంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని గురువారం కోరుతూ మండల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభలో భాగంగా సిపిఐఎం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై అధికారులకు మెమోరాండం ఇవ్వటం జరిగింది ప్రధానంగా మండలంలో ఎనిమిది వేల ఎకరాలపైగా మొక్కజొన్న సాగు చేసి పంటను పండిస్తే కనీసం కొనే నాధుడే లేడని మండలం మొత్తానికి ఒక్క సెంట్రల్ పెట్టడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని మండలంలో నాలుగు సెంటర్లు పెట్టి మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని అట్లాగే ఐటిఐ కళాశాల పనులు ప్రారంభించాలని సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ఎమ్మార్వో పోలీస్ స్టేషన్ నూతన భవనాలను మంజూరు చేయాలని మండలంలో సుబ్లేడ్ పి.హెచ్ సీ పాతలపాడు పిహెచ్ఈలలో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులు ఏఎన్ఎం స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేయాలని ఎంపీడీవో ఆఫీస్ ఖాళీ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని తిరుమలాయపాలెం పి హెచ్ సి హాస్పిటల్ లో ఎమ్మెల్సీ రిపోర్ట్



ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు యొక్క ఈ కార్యక్రమంలో సిపిఐఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను రైతు సంఘం మండల అధ్యక్షుడు తుళ్లూరు నాగేశ్వరరావు నేరుసుల వెంకటేష్ కొమ్ము నాగేశ్వరరావు సీపీఎం సర్పంచులు కామల్ల సువార్త అరేంపుల వినోద వీరభద్రం దొండేటి నిర్మల్ రావు సిపిఎం మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో హెల్మెట్ లేనిదే నో ఎంట్రీ:సీఐ పర్స రమేష్

✦ అరైవ్ అలైవ్ లక్ష్యం:సురక్షిత ప్రయాణం - సుఖమయ జీవితం

**మందమర్రి టౌన్ ఏప్రిల్ 16 క్రైమ్ మిర్రర్:** రహదారి భద్రతపై అవగాహన పెంచడం రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టాన్ని నివారించడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్'కార్యక్రమంలో భాగంగా గురువారం అవగాహన ర్యాలీ, సమీక్ష మందమర్రి పోలీస్ స్టేషన్ ఆవరణలో సిబ్బందితో కలిసి హెల్మెట్ ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని సీఐ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందమర్రి పోలీస్ స్టేషన్, ఎంఆర్ఓ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, ఇతర ప్రభుత్వ కార్యాలయాలలో, పెట్రోలు బంకు లలో ఇకపై 'నో హెల్మెట్ – నో ఎంట్రీ' నిబంధనను కఠినంగా అమలు చేయనున్నట్లు తెలిపారు.ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాద సమయంలో తలకు గాయాలు కాకుండా ప్రాణాలు కాపాడుకోవచ్చని అన్నారు.ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రావాలని, లేనిపక్షంలో లోపలికి అనుమతించబోమని బోర్డులను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పించే ముందు పోలీసు సిబ్బంది అందరూ విధిగా హెల్మెట్ ధరించి ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు.అరైవ్ అలైవ్ లక్ష్యం: 'సురక్షిత ప్రయాణం –



సుఖమయ జీవితం' అనే నినాదంతో ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించేలా చైతన్యపరచడమే ఈ ప్రచార ఉద్దేశమని తెలిపారు.పోలీసులు హెల్మెట్లు ధరించి పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించడం స్థానికుల దృష్టిని ఆకర్షించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్సై నరేష్ , పోలీస్ సిబ్బంది,స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

**గోమాత గౌరవ ప్రచార యాత్ర నిర్వహకులు బూనేటి కిషన్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజు మండల కేంద్రంలో గోమాత గౌరవ ప్రచార యాత్ర నిర్వాహకులు బూనేటి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలని,గోవధ నిషేధించాలని,సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, ప్రతి సంవత్సరం గౌరవ దినోత్సవాన్ని నిర్వహించి జాతీయ స్థాయిలో గౌరవం ఇవ్వాలని పిలుపునిచ్చారు. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 27న మండలలాలోని అన్ని తహశీల్దార్ కార్యాలయాలలో వినతి పత్రం అందజేయాలని నాయకులను కోరినారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్,మోదుగుంట సర్పంచ్ సోలిపురం ఎల్లారెడ్డి, బండారి గోపాల్,సోమిరెడ్డి, బండారు సాయి,తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో కొబ్బరికాయల దుకాణం వేలంపాట

**మూడు లక్షల 80 వేలకు కు పాట దక్కించుకున్న యాదమ్మ**

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి కె వెంకన్న ,ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ బి రవీంద్ర రెడ్డి సమక్షంలో కొబ్బరి కాయ మరియు పూజ ద్రవ్యాలు అమ్ముకొనుటకు వేలం పాట ను నిర్వహించారు. ఒక సంవత్సర కాలం పరిమితి గల వేలం పాటలో పాల్గొన్న పాటదారులలో అత్యధిక వేలం పాట ను యాదమ్మ 3,80,000/బి ( అక్షరా మూడు లక్షల ఎనబై వేలుకు) కొబ్బరికాయలు పూజా సామాగ్రి అమ్ముకోనుటకు వేలం పాటను కైవసం చేసుకున్నారు. తేది 15మే 2026 నుంచి వచ్చే సంవత్సరం 16మే 2027 వరకు పాట అమలులో ఉంటుంది.పాట సమయంలో సూచించిన నిబంధనలకు లోబడి అమ్ముకోవాలని ఆలయ అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు ముదుంబై వెంకట రమణా చార్యులు , డా తులసి వెంకట రమణా చార్యులు, క్లర్క్ సంద్ర సుధాకర్, ఆలయ అభివృద్ధి కమిటీ మాజీ సభ్యులు సానాది శంకర్ , హేమంత్ కుమార్, పి గణేష్(కన్నా),సంజీవ్ రవీంద్రారెడ్డి , అనిత ,పద్మావతి,సురేష్ సింగ్ , భక్తులు కామేష్ రావు , లక్ష్మణ్ పద్మావతి ,వెంకటా చారి, ఏం స్వామి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారులారా ఏప్రిల్ 18న ఛలో హైదరాబాద్ రాష్ట్ర సదస్సు జయదపదం చేయండి

**డాక్టర్ పాలకుర్తి కృష్ణ ఉద్యమ కారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తెలంగాణ మలిదశ ఉద్యమ కారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు చేయడంలో కాలయాపన చేయడం సరైంది కాదని వెంటనే హామీలు అమలు చేసి ఉద్యమ కారులను ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ డాక్టర్ పాలకుర్తి కృష్ణ, తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా మీడియా కన్వీనర్ మంద వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ రోజు గురువారం స్థానిక బికే బజార్ లో గల తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఖమ్మం జిల్లా కార్యాలయం నందు మలిదశ ఉద్యమ కారులు కేళోతు రవిచంద్ర చౌహాన్ అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయితే ఉద్యమ కారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలంతో పాటు నెలకు రూ. 25 వేల పెన్షన్, హెల్త్ కార్డులు, ఉద్యమ కారులకు గుర్తింపు కార్డులు రవాణా సౌకర్యాలు కోసం ఉపయోగ పడే విధంగా ఇస్తాం అని చెప్పి ఇచ్చిన హామీలను రెండున్నర సంవత్సరాలు కావస్తున్నా నేటికీ కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేయడం మంచి పద్ధతి కాదని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ 18న తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కారులతో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు మారోజు వీరన్న ప్రాంగణం మర్రి కృష్ణ రెడ్డి పంక్షన్ హాల్ తార్నాక నందు



నిర్వహించడం జరుగుతుందని ఈ సదస్సుకు ఉద్యమ కారుల హక్కుల సాధన కోసం అధిక సంఖ్యలో ఉద్యమ కారులు కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బహుజన కార్మిక సంఘం తెలంగాణ మలిదశ ఉద్యమ కారులు తోటపల్లి శ్రీను, తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం మహిళ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతురాజు రమాదేవి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరివి ధనలక్ష్మి, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షురాలు నిమ్మతోట రోజా, ఖమ్మం నగర అధ్యక్షురాలు బొడ్డు గ్లోరీ, మలిదశ ఉద్యమ కారులు మహిళ నాయకురాలు కొప్పుల నాగమణి, జంగిలి అహల్యారాణి, ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు జి.మరియకుమారీ, ఉద్యమ కారుల ఫోరం పాలేరు నియోజకవర్గం మహిళ కన్వీనర్ కొమ్ము లక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు మేడగుర్తి పద్మ వతి, ఉద్యమ కారుల ఫోరం జిల్లా కార్యదర్శి కొమ్ము ఉపేందర్, తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం పాలేరు ఇంచార్జీ ఎదురుగట్ల చిట్టి మల్లు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు పెంచాలి

- కౌలు రైతుల నుంచి మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోలు చేయాలి
- రైస్ మిల్లులు కేటాయింపులు చేసి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి
- గన్ని సంచులు సరఫరా చేయాలి
- కొనుగోలు కేంద్రాల్లో రైతుల సమస్యలకు ముగ్గురు మంత్రులు భాధ్యత వహించాలి
- తెలంగాణ రైతు సంఘం నేతలు నున్నా నాగేశ్వరరావు, బొంతు రాంబాబు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం జిల్లాలో రెండు లక్షల ఎకరాల విస్తీర్ణంలో మొక్కజొన్న సాగు చేసి పంట అమ్ముటకు రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న ముగ్గురు మంత్రులు పట్టించుకోవడం లేదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఖమ్మం సుందరయ్య భవన్ లో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ నిర్వహించిన మీడియా సమావేశంలో నున్నా నాగేశ్వరరావు, బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 17 మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన అధికారులు బుధవారం వరకు నాలుగు కొనుగోలు కేంద్రాల్లో ఒక గింజ కూడా కొనుగోలు చేయలేదు అన్నారు, కొన్ని కొనుగోలు కేంద్రాలకు మార్క్ ఫెడ్ ఐడి నెంబర్ కూడా క్రియేట్ చేయలేదు అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గం లో ఒక మొక్కజొన్న కొనుగోలు కేంద్రం మంజూరు లేదు, వైరా నియోజకవర్గంలో ఒకటి ప్రారంభం చేసిన అధికారులు రెండోవ సెంటర్ కు ఐడి నెంబర్ ఇవ్వలేదు అని అన్నారు, జిల్లా లో ఇప్పటివరకు 1982 మంది రైతులు నుంచి మొక్కజొన్న కొనుగోలు చేయడం జరిగింది అని రెండు లక్షల ఎకరాల విస్తీర్ణంలో మొక్కజొన్న సాగు చేయడం జరిగింది అని ఎనిమిది లక్షల క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉందని మొత్తం పంట ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు, కేంద్ర ప్రభుత్వం ఎకరాకు 26 క్వింటాళ్ల నిబంధన ఎత్తివేయాలి అని అన్నారు, అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం మొత్తం పంట కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు, కౌలు రైతులు చాలా తీవ్రంగా నష్టపోతున్నారు. భూ పట్టాదారు నేరుగా కొనుగోలు కేంద్రాలకు



వచ్చి వేలిముద్రలు బయోమెట్రిక్ చేయాలని ప్రభుత్వం నిబంధన వల్ల భూ యజమానులు ఇతర రాష్ట్రాలు,ఇతర దేశాల్లో ఉండటం వల్ల పంట అమ్ముకోలేని పరిస్థితి ఉందని, కొందరి వేలిముద్రలు బయోమెట్రిక్ తీసుకోవడం లేదు అన్నారు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేసిన మిల్లులు ఎలాట్ లేకపోవడం, మిల్లర్లు ధాన్యం దిగుమతి కి అంగీకారం లేకపోవడం వల్ల ధాన్యం కొనుగోలు కూడా జరగడం లేదని అన్నారు, రైతులకు అవసరమైన గన్ని సంచులు సరఫరా చేయాలి అని డిమాండ్ చేశారు, జిల్లా లో మొక్కజొన్న, వరి సాగు దృష్టిలో ఉంచుకొని అవసరమైన ప్రతి రెవెన్యూ గ్రామంలో మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి అని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా, వాసిరెడ్డి ప్రసాద్ దుగ్గి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ మేనేజర్ నిర్లక్ష్యంపై వినియోగదారుల ఆగ్రహం

- డీడీలు ఇవ్వడంలో జాప్యంతో నిర్లక్ష్య ప్రవర్తనపై విమర్శలు




**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 16:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాశమైలారం శాఖలో బ్యాంక్ మేనేజర్ నిర్లక్ష్య వైఖరిపై వినియోగదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పథకాల కోసం గురువారం డీడీలు తీసుకునేందుకు వచ్చిన వారికి చేదు అనుభవం ఎదురైనట్లు తెలుస్తోంది. వినియోగదారులు తెలిపిన వివరాల ప్రకారం, డీడీలు తీసుకునేందుకు వచ్చిన వారితో మేనేజర్ నిర్లక్ష్యంగా మాట్లాడారని ఆరోపించారు. "ప్రస్తుతం డీడీలు ఇవ్వడం లేదు" అని చెప్పడమే కాకుండా, "మీరు అప్లై చేసినా ప్రింటర్ పనిచేయకపోతే డబ్బులు తిరిగి ఇస్తాం, కానీ బ్యాంకు డీడీ ఛార్జీలు మాత్రం కట్ అవుతాయి" అని చెప్పడం వారిని ఆశ్చర్యానికి గురిచేసిందని తెలిపారు. మేనేజర్ ప్రవర్తనపై అసంతృప్తి వ్యక్తం చేసిన కొంతమంది వినియోగదారులు తమ ఖాతాలను ఇతర శాఖలకు బదిలీ చేసుకున్నట్లు వెల్లడించారు. బ్యాంకు సేవలను మెరుగుపరచడంతో పాటు వినియోగదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

# జిల్లా పార్టీలో జరిగే ఏ నియామకంలోనైనాద కూకట్ పల్లి నియోజక వర్గానికి అత్యధిక ప్రాధాన్యత

- ఎన్నిక ఏదైనా గెలుపే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ పని చేయాలి
- టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్







**కూకట్ పల్లి, ఏప్రిల్ 16 (క్రైమ్ మిర్రర్) :** జిల్లా పార్టీలో జరిగే ఏ నియామకంలోనైనా కూకట్ పల్లి నియోజక వర్గానికి అత్యధిక ప్రాధాన్యత ఉంటుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి సలీం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఇటీవల ఎంపిక చేయడం జరిగింది. ఇందులో పదవులు పొందిన వారందరినీ గురువారం కూకట్ పల్లి పార్టీ కార్యాలయంలో సన్మానించారు ఈ కార్యక్రమానికి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై వారిని అభినందించారు. ఎన్నిక ఏదైనా గెలుపే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ పని చేయాలని సూచించారు. పార్టీ అభివృద్ధికి మరింతగా కృషి చేసి ప్రజా సమస్యల పరిష్కారంలో నాయకులు ముందు ఉండాలని సూచించారు. దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ప్రధాని మోడీ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఎన్ ఎస్ యు ఐ ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 18న నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రమేష్ ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు ఉద్బోధించారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి పకడ్బందీ చర్యలు... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రజలకు పారదర్శకంగా సులభతరమైన సేవలు అందించడానికి, భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. గురువారం కూసుమంచి మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ భూ భారతి పైలట్ పోర్టల్ ప్రాజెక్ట్ అమలు పై రెవెన్యూ, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ భూ సమస్యలకు పరిష్కారం కోసం రెవెన్యూ, ల్యాండ్ సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు క్రిందకు తెస్తూ ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్ ను ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఖమ్మం జిల్లాలోని కూసుమంచి మండలంలో ప్రవేశపెట్టిందని అన్నారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద భూములు రిజిస్ట్రేషన్ చేసే సమయంలో సర్వే మ్యాప్ లు అందించే దిశగా ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్ రూపొందించామని అన్నారు. రైతులు ఇంటి వద్ద నుంచి కూడా స్లాట్ బుకింగ్ చేసుకునేలా పోర్టల్ తయారు చేశామని, రైతులు లాగిన్ కాగానే భూమి వివరాలు కనిపిస్తాయని, ఎన్ని ఎకరాలకు సర్వే కావాలో కోరితే అందుకు సంబంధించిన ఫీజు చెల్లించిన తర్వాత గ్రామంలోని లైసెన్స్ సర్వేయర్ లాగిన్ కు వెళ్తాయని, రెండు రోజుల్లో ఆ రైతు భూమికి సరిహద్దు ఉన్న రైతులకు నోటీసులు జారీ చేసి ఏడు రోజుల లోపు సర్వే పూర్తి చేస్తారని, ఈ వివరాలను సర్వేయర్ సిస్టంలో నమోదు చేశాక దరఖాస్తుదారుడైన రైతు సర్వే మ్యాప్ నకు యూనిక్, భూధార్ నెంబర్లు కేటాయిస్తారని భూభారతి పోర్టల్ లో కూడా వివరాలు నిక్షిప్తమవుతాయని అన్నారు. సర్వే పూర్తయిన తర్వాత సర్వే మ్యాప్ జనరేట్ చేసి పోర్టల్ లో అప్లోడ్ చేస్తారని ఈ ప్రక్రియలు దరఖాస్తు రిజిస్ట్రేషన్ ప్రారంభమైనప్పటి నుంచి పూర్తి వరకు ప్రతి దశలో పౌరుల రిజిస్టర్ మొబైల్ నెంబర్ కు మెసేజ్ వస్తాయని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద ముందుగా కూసుమంచి మండలంలో ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, భూ భారతి కింద ఉన్న దరఖాస్తులన్నింటిని త్వరితగతిన పరిష్కారించేందుకు అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పాలేరు నియోజకవర్గ స్పెషల్ అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దారు సైదులు, కలెక్టరేట్ భూ భారతి సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందేలా చూడాలి

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేలా చూడాలని మండల స్పెషల్ అధికారి బాలు నాయక్ కోరారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి సమావేశం ఎంపిడిఓ పి.సునిత అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో మొదట ముఖ్యమంత్రి సందేశాని చదివి వినిపించారు. వివిధ శాఖల వారి నివేదికను చదివి వినిపించారు. ఈనాటి కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, తహశీల్దార్ పి.శ్రీనివాసరావు, సిఐ నరసింహారావు, విద్యాశాఖాధికారి రాములు నాయక్ , ఐసిడిఎస్ సూపర్వైజర్లు పద్మ, సూర్యకళవివిధ శాఖల అధికారులు, సర్పంచులు మహేశ్వరం మల్లికార్జున్ గాద్దుల లింగరాజు, సురకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి, ఇమ్మడి జయకుమార్, అంజపెల్లి నరసమ్మ, సరిత, దీపా, జ్యోతి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# హత్నూర తహశీల్దార్‌పై అవినీతి ఆరోపణలు

- కంపెనీలతో కుమ్మక్కై ప్రభుత్వ భూముల కేటాయింపులపై విమర్శలు

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 16:** హత్నూర మండల తహశీల్దార్‌పై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత ఉన్న అధికారులు కంపెనీల యాజమాన్యాలతో కుమ్మక్కై భూములను అక్రమంగా అప్పగిస్తున్నారని హత్నూర బీజేపీ మండల అధ్యక్షుడు నాగప్రభు గౌడ్ ఆరోపించారు. బుధవారం దౌల్తాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బోర్పట్ల గ్రామంలో ప్రాథమిక సహకార సంఘానికి కేటాయించిన 2 ఎకరాల భూమిలో అరబిందో తేరేనియం కంపెనీ సరిహద్దు గోడను కూల్చి, సహకార సంఘ భూమిలోకి అక్రమంగా ప్రవేశించి భారీ నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే అక్కడ దాదాపు 10 స్తంభాలు నిర్మించినట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై సహకార సంఘ సి.ఓ శ్రీనివాస్‌తో కలిసి స్థానిక యువకులు, బీజేపీ నాయకులు హత్నూర పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ సరైన స్పందన లభించలేదని అన్నారు. తహశీల్దార్‌కు ఫిర్యాదు చేయడానికి వెళ్లిన వారిపై కేసులు పెడతామని బెదిరించడం దురదృష్టకరమని విమర్శించారు. గతంలో బోర్పట్ల నేరేటి కుంటలో నిర్మించిన ఎం బ్లాక్‌పై సర్వే చేయడంలో కూడా తహశీల్దార్ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక సర్పంచ్ అక్రమాలకు పాల్పడితే ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు తలారి మల్లేష్, పాటిమీది శ్రీశైలం, రాకేష్, నరేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ ఆర్టిసన్ కార్మికుల పోరాటానికి బీజేపీ మద్దతు

- ఆర్టిసన్ కార్మికుల రెగ్యులరైజేషన్‌కు తక్షణ చర్యలు తీసుకోవాలి
- కార్మికులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం : బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్
- నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి





**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ఏక్తా కాలనీ, శివరాంపల్లిలో గత 9 రోజులుగా కొనసాగుతున్న ఆర్టిసన్ కార్మికుల నిరసన కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ సంఘీభావం ప్రకటించింది. ఈ నిరసనలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ శాఖ ఆర్టిసన్ కార్మికులు తమ న్యాయ బద్ధమైన డిమాండ్ల కోసం నిరసన చేపట్టడం దుర దృష్టకరమన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఈ కార్మికులు కీలక పాత్ర పోషించినప్పటికీ, ఇప్పటివరకు వారిని రెగ్యులర్ చేయకపోవడం అన్యాయం అని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ కార్మికులకు హామీలు ఇచ్చి అమలు చేయడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క వెంటనే స్పందించి ఆర్టిసన్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎండా వాన తేడా లేకుండా ప్రాణాలను సైతం పణంగా పెట్టి ఫీల్డ్‌లో పనిచేస్తున్న కార్మికులకు కనీస భద్రతా సదుపాయాలు కూడా లేకపోవడం బాధాక రమన్నారు. వారు అధిక జీతాలు కాకుండా, ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు లభించే యాక్సిడెంట్, రిటైర్మెంట్ వంటి బెనిఫిట్స్ మాత్రమే కోరుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని కార్మికులకు న్యాయం చేయాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని బీజేపీ హెచ్చరించింది. కార్మికులకు న్యాయం జరిగే వరకు పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీవీఏఈజేఏసీ నాయకులు కే. రాజు, ఎన్. స్వామి (చైర్మన్, కన్వీనర్), కాజా పాషా, సీతారాం నాయక్, మహమ్మద్ జాంగిర్, రాములు, నాగేశ్వరరావు, నాయకులు వెంకటరమణ గుప్తా, మాజీ డివిజన్ అధ్యక్షులు అడికె జనార్దన్, బొమ్మరాజు నరసింహా, మధుసూదన్ రెడ్డి, శంకర్ రెడ్డి తదితరులు, స్థానికులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతులైన ఇంటర్ విద్యార్థులకు ఘన సన్మానం

- పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: బాలానగర్ సిఐ నర్సింహా రాజు







**బాలానగర్, ఏప్రిల్ 16 (క్రైమ్ మిర్రర్):** ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీసులు ఘనంగా సన్మానించారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాలానగర్ సీఐ నర్సింహరాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జి. లక్ష్మి నిత్యానంద్ గౌడ్ (శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్, కూకట్పల్లి), బి. ఎస్. సాత్విక్ (నారాయణ జూనియర్ కాలేజ్, కూకట్పల్లి), ఒమేరా మెహ్రీన్ (శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్, కూకట్పల్లి), పూజిత (శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్, హబ్సిగూడ), షైక్ సానియా సభహ్ (ఫిజిక్స్ వాలా జూనియర్ కాలేజ్), ఎమ్. అక్షర (శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్, మియాపూర్) లను శాలువాలతో సత్కరించి, మొమెంటో అందజేసి, వారి భవిష్యత్ అవసరాల కోసం నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐ నర్సింహా రాజు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవడం ద్వారా సమాజంలో ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.

**పోటీ ప్రపంచంలో నెగ్గాలి: ఎస్ఐ సరిత రెడ్డి**

అనంతరం ఎస్ఐ సరిత రెడ్డి ప్రసంగిస్తూ.. విద్యార్థులు చెడు అలవాట్లకు, ఆకర్షణలకు లోనుకాకుండా కేవలం భవిష్యత్తుపైనే దృష్టి సారించాలని కోరారు. "పూర్వం చదువుకోవడానికి సరైన వసతులు ఉండేవి కావు. కానీ నేడు పరిస్థితులు మారాయి. తమకు తిండి లేకపోయినా పర్వాలేదు కానీ, పిల్లలకు నాణ్యమైన చదువు అందాలని తల్లిదండ్రులు తపన పడుతున్నారు. వారి కష్టాన్ని వృథా చేయకుండా ప్రభుత్వ, కార్పొరేట్ రంగాల్లో ఉన్నత ఉద్యోగాలు సాధించాలి" అని ఆయన హితవు పలికారు. పోలీస్ శాఖ తరఫున జరిగిన ఈ అభినందన కార్యక్రమం విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో డిఐ సక్రమ్, ఎస్ఐలు సరిత రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్య పలువురు పోలీస్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

# మిర్యాల వెంకట్ కు దళిత రత్న అవార్డు



**నూతనకల్( క్రైమ్ మిర్రర్)** అణగారిన వర్గాల ఆత్మగౌరవ గొంతుక, భీమ్ ఆర్మీ (భారత్ ఏక్తా మిషన్) అగ్రనేత మిర్యాల వెంకట్ ప్రతిష్టాత్మక 'దళిత రత్న' పురస్కారంతో సత్కరించబడ్డారు. గత కొన్నేళ్లుగా దళిత హక్కుల పరిరక్షణే శ్వాసగా, బాధితులకు అండగా ఉంటూ, బహుజన సమాజంపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరిస్తు,దళిత హక్కులపై పోరాడుతున్నారు. ఈ సందర్భంగా మిర్యాల వెంకట్ మాట్లాడుతూ సామాజిక పోరాటాన్ని గుర్తించిన ప్రభుత్వం, అత్యున్నత పురస్కారానికి ఎంపిక చేయడం యావత్ బహుజన లోకానికి గర్వకారణం అని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకల మహోత్సవంలో భాగంగా రవీంద్ర భారతిలో ఉత్సవ కమిటీ కో-చైర్మన్ శ్రీ అల్లిబిల్లి మహేందర్ చేతుల మీదుగా మిర్యాల వెంకట్ పురస్కారాన్ని స్వీకరించారు. బాబాసాహెబ్ ఆశయ సాధనే లక్ష్యంగా సాగుతున్న ఈ ప్రయాణంలో ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని, బహుజన హక్కుల కోసం తన పోరాటం మరింత ఉధృతంగా కొనసాగుతుందని అన్నారు.

# మృతిరాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నేరళ్ల పల్లి గ్రామానికి షేక్ గోరిబి అనారోగ్యం కారణంగా గురువారం మరణించడం జరిగినది. విషయం తెలుసుకున్న మన మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ గఫ్ఫార్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్య క్రియలకు ఖర్చుల నిమిత్తం 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల రమేష్, గొర్ల అంజయ్య , దేవలయ కమిటి చైర్మన్ ఎడ్ల శ్రీరాములు, వైస్ చైర్మన్ మాద రమేష్ దేవాలయ కమిటీ సభ్యులు దాసరి చంద్రయ్య, రాచకొండ జంగయ్య, ఆక యాదయ్య, వార్డు సభ్యులు మేకల రాజు, మాద వెంకటేష్ , కాముల్ల బాబు,ఆక నరసింహ, ముఖ్య నాయకులు షేక్ జానీ, షేక్ హుస్సేన్,పల్లే క్షేత్రయ్య, బచ్చన బోయిన కొండలు, చాంద్ పాషా, హుస్సేన్, నక్కనబోని కొండలు, మొర నర్సమ్మ, కొన్రెడ్డి రాములు, మదగోని మారయ్య, శ్రీశైలం, ఎరుకల శ్రీశైలం, బొడ్డోజు మురళి, పరిపూర్ణాచారీ, గొర్ల సత్తి, తదితర కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది.

